RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 364 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 23 ఆదివారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## సైబరాబాద్ పోలీసుల రివార్డ్ మేళా పిపి/ఏపిపిలకు ఘనంగా నిర్వహణ




సైబరాబాద్ /నగరనిజం: సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతి, ఐపీఎస్, ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి గాను "రివార్డ్ మేళా"ను 22 మార్చి 2025న సైబరాబాద్ కమిషనరేట్ ప్రధాన కాన్ఫరెన్స్ హాల్, గచ్చిబౌలిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పరిధిలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్లు , అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు , ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్లు , స్టేషన్ హౌస్ ఆఫీసర్లు , లైజాన్ ఆఫీసర్లు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సాక్షులను సమర్పించడం, న్యాయపరమైన సాక్ష్యాధారాలను పరిరక్షించడం వంటి అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ వివిధ కేసుల్లో కనీసం ఏడు సంవత్సరాల నుండి జీవితఖైదు వరకు శిక్ష పడేలా కృషి చేసిన 16 మంది పిపి/ఏపిపిలను, 35 మంది ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్లను, 33 మంది కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లను మొత్తం 84 మంది అధికారులను ప్రశంసించి బహుమతులు అందజేశారు.

**-కేసుల వివరాలు :-**

**2024 ఆగస్టు 15 నుంచి 2025 ఫిబ్రవరి 28 మధ్యకాలంలో 44 కేసుల్లో ఏడు సంవత్సరాల కంటే ఎక్కువ శిక్షలు వచ్చినట్లు తెలిపారు.**

**పోలీస్ కమిషనర్ సూచనలు-**

| సంవత్సరం | మొత్తం శిక్షపడిన కేసులు | 7 సంవత్సరాలు పైగా శిక్షలు | జీవితఖైదు | 20 ఏళ్లు | 10 ఏళ్లు | 7 ఏళ్లు |
|---|---|---|---|---|---|---|
| 2024 | 70 | 28 | 12 | 5 | 7 | 4 |
| 2025 | 32 | 16 | 8 | 0 | 6 | 2 |
| మొత్తం | 102 | 44 | 20 | 5 | 13 | 6 |



ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ముఖ్యంగా పోక్సో, హత్యలు, ఆర్థిక నేరాలు, దొంగతనాలు, గొలుసు లాకింగ్, దోపిడీ కేసుల్లో శిక్షలు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేసుల విచారణను మెరుగుపరిచేందుకు జోనల్ డీసీపీలతో ప్రతి నెలా పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు. అలాగే, గంభీరమైన కేసుల్లో నిఖార్సైన దర్యాప్తు, క్రమమైన ఫాలో-అప్ నిత్యకర్తవ్యంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. జీవితఖైదు వంటి కేసుల్లో మరింత కఠినమైన శిక్షలు విధింపజేయడం ద్వారా న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) గజరావు భూపాల్, ఐపీఎస్ మాట్లాడుతూ, ఈ రివార్డ్ మేళా ఉద్దేశ్యం శిక్షల శాతం పెంచడం, తప్పించుకునే వారి శాతం తగ్గించడం అని పేర్కొన్నారు. తీవ్రమైన నేరాల్లో పిపి/ఏపిపిలతో సమన్వయం చేసుకుంటూ కఠిన శిక్షలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్ మంజులాదేవి మాట్లాడుతూ, ఇలాంటి రివార్డ్ మేళాలు పోలీసుల కృషికి గుర్తింపుగా నిలుస్తాయని, న్యాయసేవలో ఉన్న అధికారులకు ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు. పిపి/ఏపిపిల సమర్థమైన ప్రయత్నాలు న్యాయవ్యవస్థను బలోపేతం చేస్తాయని తెలిపారు.

**కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు**

ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతి, జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) గజరావు భూపాల్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ మంజులాదేవి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రఘు (ఎల్బీనగర్ కోర్ట్), మాధాపూర్ డీసీపీ వినీత్, మేడ్చల్ డీసీపీ కోటి రెడ్డి, బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, శంషాబాద్ డీసీపీ రాజేష్, ఈడబ్ల్యూఓడీసీపీ ప్రసాద్, సైబరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ బాలాదేవి, మహిళా భద్రత డీసీపీ సృజనా, హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఎస్హెచ్ఓలు, ఐఓలు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లు, లైజాన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## భూగర్భజలాల సంరక్షణపై అవగాహన కార్యక్రమం

**- ఎస్. మాధవరావు, జిల్లా భూగర్భజల అధికారి-**



కందుకూరు /నగరనిజం : కందుకూరు గ్రామంలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని భూగర్భజలాల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లిపిడ్స్ ఇండస్ట్రీ సహకారంతో, PRDP NGO ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వక్తలు రానున్న ఎండకాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ప్రతి ఒక్కరూ తమ ఇండ్లలో, వ్యవసాయ క్షేత్రాల్లో, ఇండస్ట్రీస్ ఆవరణలో వాననీటి సంరక్షణ కోసం ప్రత్యేక నిర్మాణాలు చేపట్టాలని, ఇంకుడు గుంతలు, ఫాంపాండ్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. నీటి సంపదను భావి తరాలకు వారసత్వంగా అందించేందుకు ఈ చర్యలు కీలకమని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారితో నీటి పొదుపు ప్రతిజ్ఞ చేయించారు. ఇండస్ట్రీ యాజమాన్యం, సిబ్బంది, కార్మికులు, భూగర్భజలశాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్



శంషాబాద్/రంగారెడ్డి/నగరనిజం : పదవ తరగతి పరీక్షలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా కట్టుదిట్టంగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులకు ఆదేశించారు. శనివారం ఆయన శంషాబాద్‌లోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తీరును సమీక్షించడంతో పాటు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రశ్నపత్రాల రక్షణ, మౌలిక వసతుల సమకూర్పు వంటి అంశాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. పరీక్షా కేంద్రాల్లో శుభ్రత, నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి అందుబాటు వంటి విషయాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని, విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అంతేగాక, పరీక్షా హాలులో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్ల వాడకాన్ని నిషేధించాల్సిందిగా స్పష్టం చేశారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసి, పరీక్షలు ఎలాంటి అవాంతరాలు లేకుండా జరగాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



రంగారెడ్డి / నగరనిజం : పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. శుక్రవారం రాజేందర్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గల పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ సరళిని పరిశీలించారు. వేసవి కాలం అయినందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెయిన్ గేట్ వద్ద విద్యార్థులను విద్యార్థినిలను వేరువేరుగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి పంపాలని పోలీసులకు సూచించారు. పరీక్షా కేంద్రంలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని చీఫ్ సూపర్డెంట్ ను కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుటుంబాన్నికి ఉద్యోగ అవకాశం కల్పించాలి

- కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి
- బాధ్యులపై చర్య తీసుకోవాలి
- మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి డిమాండ్



నారాయణపేట, మార్చి 22, ( నగర నిజం):అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ ఘాతానికి మృతి చెందిన మహేష్ కుటుంబానికి ఉద్యోగం అవకాశం కల్పించి ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్తు ఘాతానికి మృతి చెందిన మహేష్ మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న యువకుడు మృతి చెందడం వలన ఆ కుటుంబం రోడ్డు పైన పడింది అన్నారు కుటుంబము మహేష్ పైననే ఆధారపడిందని అందుకు కోటి రూపాయల నష్టపరిహారం శాఖ పర్యంగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు మహేష్ మృతికి ప్రధాన బాధ్యులైన వారిపై శాఖ పరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఆయన ఆయన డిమాండ్ చేశారు సిబ్బంది నిర్లక్ష్యం వలన మహేష్ మృతి చెంది 24 గంటలు గడిచిన పై అధికారులు ఇప్పటివరకు బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆయన అనుమానాలను వ్యక్తం చేశారు విద్యుత్ సబ్‌స్టేషన్లు మద్యం షాపులుగా మారి కిందిస్థాయి సిబ్బంది ఎప్పుడు చూసినా మద్యం మత్తులో ఉండడం వల్లనే ఈ సంఘటన జరిగిందని దీనికి శాఖ పరమైన చర్యలు తీసుకోకపోతే పార్టీ పరంగా ఆందోళన కార్యక్రమంలుచేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకు తాను వెంబడే ఉంటానని వారి తల్లిదండ్రులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి శాంతింపజేశారు చేశారు మాజీ ఎమ్మెల్యే వెంబడి మాజీ మార్కెట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు ప్రధాన కార్యదర్శి చందాపురం అశోక్ కుమార్ గౌడ్ ఆ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం వేడుకలు

- విద్యార్థుల ర్యాలీ
- మంచినీటిపై నాటక విద్యార్థుల ప్రదర్శన



నారాయణపేట,మార్చి 22, (నగరనిజం): ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శనివారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో శ్రీవాణి హై స్కూల్ విద్యార్థుల జలదినోత్సవ ర్యాలీ, ప్రపంచ జల దినోత్సవ సందర్భంగా నీటి యొక్క ఆవశ్యకత ను తెలియచేస్తూ మరికల్ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ప్రతి నీటిబొట్టు ని పొదుపుగా వాడుకుంటే అదే భావితరాలకు తరగతి ఆస్తి లాగా మారిపోతుంది అని తెలియచేస్తూ మరికల్ కూడలి లో నాటకం ద్వారా తెలియచేసే ప్రయత్నం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మరికల్ మండల ప్రజలకు మా విద్యార్థుల తరుపున కొన్ని సూచనలు... ఇళ్లలో కుళాయి నీళ్లు వాడుకున్న తరువాత దయచేసి కుళాయి ని ఆపివేయండి,ఎక్కడైనా బయట ప్రాంతం లో నీరు వృధాగా పోతుంటే సంబంధిత శాఖ వారికి సమాచారం అందించగలరు అని రిక్వెస్ట్ చేస్తున్నాం.. సాధ్యం అయినంత వరకు మన నిత్య అవసర వాడకంలో నీటిని ఆదా చేసే విధంగా ప్రయత్నం చేయగలరు అని తెలియచేయడం జరిగింది.ముఖ్యంగా పిల్లలకు నీటి విలువను తెలియచేయాలి అని రిక్వెస్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో శ్రీవాణి పాఠశాల యాజమాన్యం పూర్ణిమ వెంకటేశ్వర శర్మా , ప్రిన్సిపాల్ శ్రీమతి వినీతమ్మ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాలకు నీటి కుండలు బహూకరించిన మాజీ యువక మండలి అధ్యక్షులు రవికిరణ్ కి,ఉపాధ్యక్షులు రవి కీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ




నారాయణపేట, మార్చు 22, (నగరనిజం): నారాయణపేట నియోజకవర్గంలోని మక్తల్ మండలంలోని మంతన్ గౌడ్ గ్రామంలో మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో లయన్స్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కంటి శస్త్ర చికిత్స చేసుకున్న వారికి అందజేత..మఖ్తల్ నియోజకవర్గం మక్తల్ మండలం మంతన్ గౌడ్ గ్రామంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 52మందికి సమస్యలు గుర్తించి, మహబూబ్ నగర్ లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేశారు. తిరిగి మంతన్ గౌడ్ గ్రామానికి చేరుకున్న వారికి శనివారము రోజు ఉచిత కంటి అద్దాలు, మందులు, పండ్లు బ్రెడ్లు ఉచితంగా అందజేశారు. కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్న వారు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో సైతం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్న శ్రీహరి అన్న సేవా సమితి కి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే గారు తెలపడం జరిగింది ,ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు గౌడ్, కృష్ణయ్య గౌడ్ , కృష్ణ , కార్తీక్, శ్రీహరన్న సేవా సమితి సభ్యులు ఏ. రవికుమార్, నూరుద్దీన్ , అసముద్దీన్, బోయ నరసింహ , రామ్ రెడ్డి లయన్స్ ఆసుపత్రి సిబ్బంది సత్యం గౌడ్, ఖాజాద్దీన్ మంతన్ గౌడ్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# డా.రాంబాబును సన్మానించిన మండల విద్యాధికారి



కొల్లాపూర్ మార్చి 22 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) : పానగల్ స్థానికుడైన డా. రాంబాబు "తెలంగాణ రాష్ట్రం - వ్యవసాయ రంగంపై యాంత్రికరణ ప్రభావము" అనే అంశంపై పరిశోధన చేసి ఇటీవలే ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా డాక్టరేట్ అవార్డు పొందారు. ఆ సందర్భంగా మండల విద్యాశాఖ పక్షాన వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అలాగే పాన్గల్ మండలానికి చెందిన శశి కుమార్- కేతపల్లి, రాజు గోపులాపురం, స్వప్న- పానగల్, వీరంతా ఇటీవలి కాలంలో ఉపాధ్యాయులుగా ఎంపికై, వివిధ మండలాల్లో పనిచేస్తూ ఉన్నారు. వీరికి కూడా శనివారం మండల విద్యాశాఖ పక్షాన ఘనంగా సన్మానం చేయడం జరిగింది. విద్యార్థి దశలో ఒక లక్ష్యంతో చదువుకున్న వాళ్ళు జీవితంలో ఉన్నతంగా రాణిస్తారు అని చెప్పడానికి వీరందరూ ఒక చక్కటి ఉదాహరణ అన్నారు. మండలంలోని విద్యార్థులు కూడా జీవితం పట్ల ఒక స్పష్టమైన లక్ష్యాన్ని కలిగి ఉండి అందుకు అనుగుణంగా చదవాలని ఎదగాలని కోరుతున్నాం. అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్న వీరికి సన్మానం చేయడం అనేది మండలంలోని విద్యార్థులందరికీ ఒక ప్రేరణగా నిలుస్తుందని మా ఆశ, ఆకాంక్ష. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాంబాబు తో పాటుగా వారి కుటుంబ సభ్యులు మరియు ఉపాధ్యాయులు వెంకటేష్, ప్రేమ్ కుమార్, మరియు ఎంఆర్సి సిబ్బంది మూర్తి, శేఖర్, భార్గవి, రమాదేవి, గోవింద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# తట్టి అన్నారం చౌరస్తాలో గుంతలతో ఇబ్బందులు
## అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆవేదన





తట్టి అన్నారం /నగరనిజం : తట్టి అన్నారం చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం సమీపంలోని రోడ్లు గుంతలతో నిండిపోవడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చౌరస్తాలో ఒకదారి తట్టి అన్నారం వైపు, మరోదారి నాగోల్ వైపు వెళ్లడంతో ఈ మార్గంలో వాహనాల , భారీ వాహనాలు రాకపోకలు అధికంగా ఉంటాయి. అయితే, రోడ్ల మరమ్మతులపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రత్యక్షంగా ఎదురయ్యే సమస్యల కారణంగా వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందినీ. గత కొంతకాలంగా రోడ్డు పరిస్థితిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు వాపోయారు. చౌరస్తాలోని మూల మడుపుల్లో గుంతలు పెరగడంతో వాహనదారులకు అదుపు తప్పే ప్రమాదం పెరుగుతోందని వారు తెలిపారు.ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే రోడ్లను సరిచేసే చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ సరస్వతి దేవి మండల పూజలు







- దర్శించుకున్న భక్తులు

నారాయణపేట, మార్చి ,22,(నగరనిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో రాయచూర్ వెళ్లే ప్రధాన రహదారిలో గత 41 రోజుల క్రితం ఘనంగా ప్రతిష్టించిన శ్రీశ్రీశ్రీ సరస్వతి దేవి ఆలయంలో మండల పూజ వైభవంగా నిర్వహించారు, ఉదయం అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో యజ్ఞ కార్యక్రమం పంచామృతాభిషేకం వేద పండితుల ఆధ్వర్యంలో, మండల పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థులకు పాఠాలు బోధించిన డీఈవో రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ జిల్లా మార్చి 22 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం): నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలంలోని రాకోండ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినీలకు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ కాసేపు పాఠాలు బోధించారు. శనివారం తెలకపల్లి మండలంలోని రాకోండ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని డిఇఓ రమేష్ కుమార్ తనిఖీ చేశారు. విద్యార్థినీలకు అందించే భోజనాన్ని పరిశీలించి, భోజన నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. 9వ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ సబ్జెక్టు వర్క్ అండ్ ఎనర్జీ, ఆరో తరగతి విద్యార్థులకు హిస్టీరియల్ కన్స్ట్రక్షన్స్ అనే పాఠ్యాంశాలను బోధించారు. కొన్ని ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు క్రమశిక్షణాతో చదువుతూ,ప్రస్తుతం పోటీ పరీక్షలకు అనుగుణంగా విద్యార్థులు సిద్ధం కావాలన్నారు. సకాలంలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.తరగతి గదిలో విద్యార్థులతో కలిసి కూర్చొని ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను డిఇఓ పరీక్షించారు.విద్యార్థులకు పూర్తి స్థాయిలో అర్థం అయ్యిందో లేదో తెలుసుకొని బోధన పద్ధతులను కొనసాగించాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణాన్ని పరిశీలించారు. కేజీబీవీ కి అవసరమైన మౌలిక వసతులను గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేసి ఎంఈఓ ఆమోదంతో డీఈఓ కార్యాలయానికి పంపించాలని డిఇఓ సూచించారు.అనంతరం రాకొండ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల గణితం, ఆంగ్ల, తెలుగు సామర్థ్యాలను పరిశీలించారు.విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించాలని ఆదేశించారు.మధ్యాహ్న భోజనాన్ని డీఈవో పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ఆయన వెంట తెలకపల్లి ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు

# శ్రీవాణి పాఠశాల ఆధ్వర్యంలో మట్టికుండల పంపిణీ



నారాయణపేట మార్చి 22, (నగరనిజం ):ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మరికల్ ప్రజలకు నీటి గురించి అవగాహన ర్యాలీ చేసినటువంటి శ్రీవాణి హై స్కూల్ విద్యార్థి విద్యార్థినీయులకు స్కూల్ యాజమాన్యానికి మరికల్ యువకమండలి మాజీ అధ్యక్షులు పెంటమీది రవి కిరణ్, అదేవిధంగా మరికల్ యువకమండలి మాజీ ఉపాధ్యక్షులు కుసూరు రవి ఆధ్వర్యంలో శనివారం పాఠశాలలో చలివేంద్రం ఏర్పాటు కోసం మట్టి కుండలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# -కార్మిక వర్గ అక్రమ అరెస్టులను-ఖండించండి-
## సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము



కొల్లాపూర్ మార్చి 22 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న కార్మిక వర్గ అక్రమ అరెస్టులను ఖండించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ వెళ్ళిన కార్మికుల అరెస్టులను ఖండిస్తూ, ఆయన మాట్లాడుతూ... భవన నిర్మాణ, హమాలి, ట్రాన్స్పోర్ట్, బీడీ రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 21న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా కార్యక్రమానికి సీఐటీయూ పిలుపునిచ్చిందని తెలిపారు కానీ ప్రభుత్వం మహాధర్నా కార్యక్రమానికి వెళ్లనీయకుండా కార్మిక వర్గాన్ని ఎక్కడికక్కడ జిల్లాల్లో అరెస్టు చేసిందని తెలిపారు చివరికి సీఐటీయూ రాష్ట్ర నాయకత్వాన్ని ఇందిరా పార్క్ వద్ద ధర్నాకు అనుమతించలేదని అన్నారు, భవన నిర్మాణ కార్మికుల నిధులు వారికే ఖర్చు చేస్తామని,హమాలీ కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని ఉచిత బస్సు పథకం ద్వారా నష్టపోయిన ఆటో డ్రైవర్లకు 12 వేల రూపాయలు ఇస్తామని, బీడీ కార్మికులకు 4000 భృతి చెల్లిస్తామని తదితర అనేక హామీలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిందని తెలిపారు కార్మిక వర్గం కొత్త కోరికలు కోరడం లేదని ప్రభుత్వం ఇచ్చిన హామీలనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు హామీలను అమలు చేయలేని ప్రభుత్వం,సమస్యలను పరిష్కరించాలని పోరాడుతుంటే కార్మికుల ఇళ్ళకు వెళ్ళి అర్ధరాత్రి అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు కాంగ్రెస్ పార్టీ ఏడవ హామీగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. హామీలను అమలు చేయకుండా కార్మిక వర్గాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలని చూసిన గత ప్రభుత్వానికి ఏ గతి పట్టిందో కాంగ్రెస్ పార్టీ తెలుసుకోవాలన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వారికి ఇచ్చిన హామీల అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు కార్మికులు సిద్ధమవుతారని హెచ్చరించారు.

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు



రంగారెడ్డి జిల్లా, మార్చి 22 ( నగరనిజం ) :పదవ తరగతి పరీక్షలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిభిరం, మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే, వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర పోరాటాలకు... భగత్ సింగ్ స్ఫూర్తి

- సామ్రాజ్యవాదం, మతోన్మాధంపై ఉద్యమాలు
- రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి
- భగత్ సింగ్ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు
- డ్రగ్స్, గంజాయి మహమ్మారిని తరిమికొట్టాలి
- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్
- డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
- రక్తదాన శిబిరానికి యువత నుంచి విశేష స్పందన





ఇబ్రహీంపట్నం, మార్చి 22 ( నగరనిజం ) : నిరంతరం నిర్వహించే పోరాటాలకు భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని డీవైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలన్నారు. భారత స్వాతంత్ర సమరయోధులు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవుల 94వ వర్ధంతి సందర్భంగా శనివారం ఇబ్రహీంపట్నంలోని పాషా,నరహరి స్మారక కేంద్రంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. యువకులు అధిక సంఖ్యలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ఉరికొంబాన్ని ముద్దాడిన యువకిశోరాలు భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవ్ లని అన్నారు. బ్రిటిష్ వలస సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని అందరికీ కూడు, గుడ్డ, నీడ, విద్య, వైద్యం అందరికీ అందాలని వాటికోసం పోరాటం చేశారని అన్నారు. వారి స్ఫూర్తితో దేశవ్యాప్తంగా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ పోరాడుతున్నాయని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహిస్తున్నాయన్నారు. విద్యారంగాన్ని కాషాయకరించాలని కుట్రలో భాగంగానే నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చాయన్నారు. దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ ఉన్న ఉద్యోగాలను కూడా ఊడబీకుతూ నిరుద్యోగాన్ని పెంచిపోషిస్తూ దేశ యువతను మోసం చేస్తుందన్నారు. అందరికీ విద్యా ఉపాధి అందించాలని అన్యాయాలు అవినీతిపై పోరాటం చేస్తూనే మరోపక్క అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు సమాజంలో డ్రగ్స్ గంజాయి యువతను పట్టిపీడిస్తున్నాయని వాటిని నిర్మూలించేందుకు అందరం కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. బెట్టింగ్ యాప్స్ వలన అనేకమంది యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఈ బెట్టింగ్ యాప్స్ ను ప్రభుత్వం బ్యాన్ చేయాలని అన్నారు. అడిగిన వెంటనే రక్తదానం చేసిన దాతలందరికి డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు పి.జగన్, బి.శంకర్ లు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత మందికి సాయం చేసే నేటి యువత భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవుల మార్గంలో నడవాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు పి.జగన్, బి.శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య, మస్క చరణ్, చెన్నమోని రాఘవేందర్, డివిజన్ నాయకులు బోడ వంశీ, మద్దెల, శ్రీకాంత్, విప్లవ్ కుమార్, వినయ్, గణేష్, యాదగిరి, భగత్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి అజిలాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు 32 కోట్ల 5లక్షల రూపాయల నిధులు మంజూరు

- కోయిల్ సాగర్ ప్రాజెక్టు కూత వేట దూరంలో ఉన్న ఎడారిని తలపిస్తున్న అడవిఅజిలపూర్ గ్రామం
- దశాబ్దాల కల నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డికి,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు



మార్చి,22,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో ప్రఖ్యాతిగాంచిన కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ కు కూత వేటు దూరంలో ఉన్న అడవి అజిలాపూర్ గ్రామానికి సాగునీరు రాక ఆ ప్రాంతం ఎడారిని తలపిస్తుండడంతో నాడు ప్రతిపక్ష నాయకుడిగా,ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆ ప్రాంత ప్రజల కష్టాలను చూసి, చలించిపోయి,అజిలాపూర్ గ్రామానికి నీళ్లు తీసుకువస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చారు.ఎన్నికలలో గెలిచిన మరుక్షణం నుండి పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తూ,అడివి అజలాపూర్ గ్రామ ప్రజల కష్టాలను ముఖ్యమంత్రి మరియు ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి అజిలాపూర్ ప్రజల ఎన్నో సంవత్సరాల కల అయినటువంటి అజిలపురం లిఫ్ట్ ఇరిగేషన్ సాధించి శనివారం ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా జీవో కాపీ అందుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి.దశబ్దాల గ్రామ ప్రజల కల నెరవేరడంతో హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు.

# బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

- జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్పీ






వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 22 నగరనిజం : బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ కే. నారాయణరెడ్డి. శనివారం నాడు ఎస్పీ కె. నారాయణ రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులపై సమీక్ష నిర్వహించి, గతంలో నమోదు అయి పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించారు.ఇట్టి సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో బెట్టింగ్, జూదం, మరియు ఇతర అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యతతో తీసుకుని త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళలపై జరిగే నేరాలు, పిల్లలపై అఘాయిత్యాలు, మరియు సైబర్ నేరాలకు సంబంధించి వేగంగా దర్యాప్తు జరిపి న్యాయం కల్పించాలన్నారు.రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రమాదాలకు కారణాలు విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో కళాజాత బృందాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎర్రమట్టి ఇసుక, గుట్కా, మరియు పీడీస్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందిన సందర్భంలో వెంటనే దాడులు నిర్వహించి, కేసులు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల్లో సీసీటీవీ కెమెరాలపై అవగాహన కల్పించడానికి, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సీసీటీవీ లు నేరాల నిరోధకతకు ఎంతగానో ఉపయోగపడుతాయి అని ఇట్టి విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాలో నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్, ఓపెన్ బుజింగ్, మరియు వాహనాల తనిఖీలు నిర్వహించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. E-Petty కేసుల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిత్యం నిఘా పెట్టి నేరాలను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.కేసులలో నిందితులకు త్వరగా శిక్షలు విధింపచేయించేందుకు కోర్ట్ మానిటరింగ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.అనంతరం జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ప్రతి ఒక్క ఫంక్షనల్ వర్టికల్ గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ , తాండూర్ డిఎస్‌పి బాల కృష్ణరెడ్డి, డిసిఆర్‌బి డిఎస్‌పి జానయ్య, జిల్లా ఇన్స్పెక్టర్‌లు , సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఒకేరోజు 3 కుటుంబాలను పరామర్శించి, అండగా నిలిచిన కొన రాజశేఖర్

- దేవరకద్ర ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి,ఆర్థిక సాయం అందజేత
- ఆపదలో అండగా నిలిచిన జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ కు కృతజ్ఞతలు తెల్పిన బాధిత కుటుంబ సభ్యులు






మార్చి , 22,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో ఒకేరోజు మూడు కుటుంబాలను పరామర్శించి,ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్,దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు కోన రాజశేఖర్.దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు చిన్నరాజమూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త హరిజన్ జెట్టి మాతృమూర్తి అనారోగ్యంతో మరణించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను కోన రాజశేఖర్ పరామర్శించి,ఆర్థిక సాయం అందజేశారు.అదేవిధంగా బస్వాయపల్లి గ్రామంలో సకాలి సరోజ మరణించడంతో వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి,ఆర్థిక సాయం చేశారు.అదే విధంగా కోయిల్ సాగర్ గ్రామంలో హరిజన్ అక్కమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేసి,మనోధైర్యం కల్పించిన కోన రాజశేఖర్.మరణించిన కుటుంబాలకు,ఆపదలో అండగా నిలిచిన జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ కు బాధిత కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిన్నరాజమూర్,బస్వాయపల్లి, కోయిల్ సాగర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అధికారుల కృషి ఫలితమే పథకాలు

- పథకాలు పొందిన అధికారులను అందించిన జిల్లా ఎస్పీ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 22 నగర నిజం : అధికారుల కృషి ఫలితమే సేవా పతకాలు పొందడం అని పోలీస్ అధికారుల కృషి, నిబద్ధత, మరియు సేవాభావానికి ప్రతీకా అన్ని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి అన్నారు. శనివారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో 2024 సంవత్సరంలో సేవా పతకాలు పొందిన పోలీస్ అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సేవా పతకాలు పొందడం పోలీస్ అధికారుల కృషి, నిబద్ధత, మరియు సేవాభావానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రశంసించారు. అధికారులు ప్రజలకు అందిస్తున్న సేవలు సామాజిక శాంతి, భద్రతకు ఎంతో సహాయపడతాయని, వారి సేవలు పోలీస్ విభాగానికి గర్వకారణమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.పతకాలు పొందిన అధికారులను ప్రోత్సహిస్తూ, వారి అనుభవాలను సహచర అధికారులతో పంచుకోవాలని, తద్వారా పోలీస్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ సేవ పతకాలు వచ్చిన డబ్ల్యూహెచ్సి ఎం.నారాయణమ్మ (ఉత్కృష్ట్ సేవ పతాకం), ఏ ఆర్ హెచ్ సి పి.హన్మి రెడ్డి (సేవ పతాకం), ఏఆర్‌హెచ్‌సి ఎం.శ్రీశైలం (సేవ పతాకం), ఎస్ఐ అబ్దుల్ హఫీజ్(ఉత్తమ సేవ పతాకం), ఏఎస్ఐ ఎం.రాజశేఖర్ (సేవ పతాకం), హెచ్ బి.మాణయ్య (అతి ఉత్కృష్ట్ సేవ పతాకం), పిసి హెచ్.శివ కుమార్ (ఉత్కృష్ట్ సేవ పతాకం) అధికారులకు మెమెంటోలు అందజేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో ఏఆర్ డిఎస్‌పి వీరేశ్ గారు,అడ్మిన్ ఆర్ఐ దేవిడ్ విజయ్ ,ఆర్ఐ ఎంటి అంజాత్ పాషా తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్య సమాజ అభివృద్ధిలో కీలకమైనది డైరెక్టర్ ఆఫ్ ది నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసర్చ్ సూర్యనారాయణమూర్తి




మొయినాబాద్,22(నగర నిజం): ప్రపంచ దేశాల్లో విద్య అనేది సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమైనదని డైరెక్టర్ ఆఫ్ ది నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసర్చ్ సూర్యనారాయణమూర్తి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్నగర్ సమీపంలో గల చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీ కళాశాలలో స్నాతకోత్సవ కార్యక్రమాన్ని యూనివర్సిటీ కులపతి డాక్టర్ పురుషోత్తంరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. డిగ్రీ పట్టాలు పొందిన వారందరికి గోల్డ్ మెడల్స్, డిగ్రీ పట్టాల పంపిణి కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యనారాయణమూర్తితో పాటు ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ఇనుగుల పెద్దిరెడ్డిలు పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. అనంతరం సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత వృత్తిపరమైన జీవితాల్లో సమగ్ర ఆరోగ్యాన్ని సంపాదించుకోవాలని సూచించారు. భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక భావోద్వేగ ఆర్థిక మేధో పరమైన అభివృద్ధి ప్రాముఖ్యతపై వివరించారు. ప్రపంచ దుకృదంతో నాయకత్వ లక్షణాలతో ముందుకెళ్లాలన్నారు. ఔషధ విభాగం పిఆర్కిటి పథకాలకు మద్దతు ఇచ్చి పరిశోధన చేయాలని సూచించారు. శాస్త్రీయ నైపుణ్యాన్ని సామాజిక బాధ్యతతో అనుసంధానించడం ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు విద్యతో పాటు ప్రాక్టికల్స్, లైబ్రరీ విజ్ఞానం ఎంతో కీలకమని సూచించారు. క్రమ శిక్షణ లేనిది ఏది సాధ్యం కాదని విద్యార్థులకు నొక్కిచెప్పారు. నైపుణ్యమైన విద్య విద్యార్థులకు భవిష్యత్తును ఇస్తుందని తెలిపారు. భారత దేశ ముఖ్య ఉద్దేశం భావిభారత పౌరులుగా ఎదగాలన్నదే దేశ ప్రధాని నరేంద్రమోదీ దేశంలో విద్యార్థుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. రాజు తన రాజ్యంలో గౌరవించబడుతుంది తప్ప విద్యార్థి చక్కగా చదువుకుంటే అనుకున్న లక్ష్యాన్ని సాధించడంలో ప్రపంచ వ్యాప్తంగా గుర్తించబడతారని తెలిపారు. విద్యార్థులు తరగతి గదుల్లోనే అధ్యాపకులతో సమస్యలను తెలుసుకోవాలన్నారు. విద్యతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం చైతన్య యూనివర్సిటీ వ్యవస్థాపకులు, ఛాన్సలర్ డాక్టర్ సి. హెచ్. పురుషోత్తంరెడ్డి, మాజీ మంత్రి ఇనుగల పెద్దిరెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు జ్ఞానాన్ని, నైతిక విలువలను సంపాదించుకున్నప్పుడే సమాజానికి సేవ చేయాలనే తత్వం అలవర్చుకుంటారని సూచించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమను ఉన్నత విద్యకు పంపించి ఆశయాలను ఎదురు చూస్తున్న సమయంలో డిగ్రీలు పొందుతున్న విద్యార్థులు తల్లిదండ్రుల కన్నీటి బాష్పాలు వారికి సంతోషాలు నింపుతున్నాయని గుర్తు చేశారు. డిగ్రీ పట్టాలతో ముందుకు వెళ్తున్న విద్యార్థులు ఉద్యోగాలతో పాటు సమాజ సేవలో పాలుపంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య డీమ్డ్ టూబీ కళాశాల ఛాన్సలర్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ విక్రమ్రెడ్డి, డైరెక్టర్ చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి సాత్వికరెడ్డి, వైస్ ఛాన్సలర్ శంకర్ లింగం, పబ్లిక్ రిలేషన్ అధికారి గాదె రాంబాబు, రిజిస్ట్రార్ రవీందర్, వెంకటయ్య, రాజు, కవిత, సుందర్రామ్, పవన్ కుమార్, ప్రత్యూష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.

# ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

- దేవరకద్ర మున్సిపాలిటీలో జామియ మసీద్,ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు





మార్చి,22 (నగరనిజం ప్రతినిధి): పవిత్ర రంజాన్ మాసం,ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటుచేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు.మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలో శనివారం జామియా మసీద్,ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి, ఉపవాస దీక్ష విరమింప చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదరా భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు పారుఖ్ అలీ,మైనార్టీ అధ్యక్షులు జమీల్,మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు,ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# భర్తను హతమార్చిన భార్య రిమాండ్‌కు తరలింపు




- మరికల్ సిఐ రాజేందర్ రెడ్డి

నారాయణపేట, మార్చి 22,( నగర నిజం):నర్వ పోలీస్ స్టేషన్ పరిధిలోని లంకాల గ్రామానికి చెందిన పాలెం అంజన్న అనే వ్యక్తి మృతికి కారణమైన నిందితురాలు, భార్య పాలెం రంగమ్మ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి మరికల్ సర్కిల్ ఆఫీస్ లో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి నిందితురాలి వివరాలు వెల్లడించారు.

- కేసు వివరాలు ఇలా ఉన్నాయి

నర్వ మండలం లంకాల గ్రామనికి చెందిన పాలెం అంజన్న తండ్రి సవరన్న, వయస్సు 41 సం.లు, వృత్తి చిట్టెం నర్సిరెడ్డి డిగ్రీ కళాశాలలో అటెండర్. అనే వ్యక్తి తేది:20.03.2025 నాడు రాత్రి ఏడు గంటల తర్వాత నేరస్తురాలైన భార్య పాలెం రంగమ్మ భర్త పాలెం అంజన్న, వయస్సు 35 సం.లు మృతుడైన అంజనతో పొలం విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. మృతుడైన అంజన్న పేరు మీద ఉన్న 5 ఎకరాల భూమిని తన పేరు మీద చేయకుండా పాలివారికి చేయడంపై మరియు భూమి రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా వచ్చిన డబ్బులు తనకు ఇవ్వలేదనీ కోపంతో భర్త తాగిన మైకంలో ఉన్న సమయంలో భర్త ఎదలపై కూర్చొని పొడవాటి తగ్గి తాడుతో భర్త మెడకు గట్టిగా బిగించి ఊపిరాడకుండా చేసి చంపినాదని అట్టి మృతికి కారణమైన నిందితురాలును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సిఐ రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్వ ఎస్ఐ కుర్మయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్





వికారాబాద్ జిల్లా ప్రతినిది మార్చి 22 నగర నిజం :మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.శనివారం కలెక్టరేటలోని సమావేశం మందిరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలను విజవంతంగా నిర్వహించేందుకు అందరి సహకారం అవసరమన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మహనీయుల జీవిత చరిత్రలను తెలుకునేందుకు వీలుగా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తు తరాలకు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మ జ్యోతిభా పూలే జీవిత చరిత్రలు తెలుసుకునే విధంగా చిత్ర, నాటక ప్రదర్శన ద్వారా తెలిపే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఎస్సీడీడబ్ల్యుఓ మల్లేశం, డిఎండబ్ల్యుఓ కమలాకర్ రెడ్డి, డిఐఓ శంకర్ నాయక్, దళిత సంఘాల నాయకులు రాజలింగం, కృష్ణయ్య, నర్సింలు, రామచంద్రయ్య, అశోక్ కుమార్, జగదీశ్వర్, మల్లేశం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# జలం ఒడిసిపట్టు.....కరువును తరిమికొట్టు



నారాయణపేట,మార్చి 22,(నగర నిజం):ప్రపంచ జల దినోత్సవ సందర్భంగా నారాయణపేట జిల్లాలోని జాజాపూర్ ఉన్నత పాఠశాలలో జల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.జలం ఒడిసిపట్టు..కరువును తరిమికొట్టు...అంటూ చేసిన ప్రదర్శనఎంతో అందరిని ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో భాగంగా నీటిని ఎలా కాపాడుకోవాలి? ఎలా పొదుపు చేయాలి.?నీటిని వృధా చేయకుండా తీసుకోవలసిన జాగ్రత్తలుఅనే అంశాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు ఉపాధ్యాయ బృందం మంగళ, శ్రీదేవి, శిరీష ,నిర్మల, శశిరేఖ, లక్ష్మణ్, ప్రతాప్, నరసింహా,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు అన్ని రంగాలలో ఎదిగేందుకు ఉపాధి కల్పించేలా కార్యచరణ



- జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్ జిల్లా, ప్రతినిధి మార్చి ,22, నగర నిజం: జిల్లా లో నిరుద్యోగ యువతకు ఆశక్తి ఉన్న రంగాల్లో శిక్షణ నిచ్చి ఆర్థికంగా ఎదిగేందుకు ఉపాది కల్పించేలా అధికారులు కార్యాచరణ అమలు చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ అన్నారు.శనివారము తన చాంబర్ లో జిల్లా స్తా యీ స్కిల్ కమిటి సమావేశము నిర్వహించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో కలెక్టర్ చైర్మెన్ గ 16 మంది సభ్యులతో జిల్లా స్థాయీ కమిటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాది లభించేందుకు అవసరమైన నైపుణ్యత, శిక్షణ అందించేందుకు జిల్లా స్థాయి కమిటి పని చేస్తుందని, జిల్లా లో జనాభా తయారి, సర్వీసు, సెక్టార్ లలో ఉపాధి పోడుతున్నారని తెలిపారు. చిన్న పరిశ్రమ ల స్తాపన, స్టార్ట్ అప్ కల్చర్, స్టాండప్ ఇండియా , స్టార్ట్ అప్ ఇండియా వంటి వాటిపై అవగాహనా కార్యక్రమాలను జిల్లా స్థాయీ స్కిల్ కమిటి ద్వార చేపట్టాలని తెలిపారు. ఉపాధి అవకాశాలు కల్పించేలా యువతను తాయారు చేయాలనీ అన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగం, ఆర్మీ, బ్యాంకు రిక్రుట్మెంట్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు యువతకు తెలియ జేస్తూ వారు ఉపాధి అవకాశాలు పొందేలా అవసరమైన శిక్షణ అందించేందుకు కార్యాచరణ అమలు చేయాలనీ తెలిపారు. పెద్ద కంపనిల యొక్క ప్రస్తుత డిమాండ్ ప్రకారం యువతకు నైపున్యత ఉండేలా చూడాలని తెలిపారు. ప్రదాన మంత్రి సూర్య రష్మి యోజన పథకం స్వ శక్తి మహిళా సంఘాలు, మేప్మా సంఘాలు ఏర్పాటు చేసుకునేల చర్యలు చేపట్టాలని వీరికి అవసరమైన శిక్షణ నిర్వహించాలని అన్నారు. సమావేశంలో జిల్లా ఉపాది కల్పనా అధికారి షేక్ అబ్దుల్ సుభాన్, ఎస్సి అభివ్రుది అధికారి మల్లేశం, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి,ఎస్టి వెల్ఫేర్ అధికారి కమాలాకర్ రెడ్డి , స్పోర్ట్స్ అధికారి హనుమంత రావు , సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# తిమ్మాపూర్ గ్రామంలో 3వ వార్డులో బోరు మోటర్ ప్రారంభించిన

● చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 22 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో 3 వార్డు లోని ఏర్పాటు చేసిన బోరు మోటారును మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ స్థానిక కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలాజీ,వైస్ చైర్మన్ రవీందర్, కౌన్సిలర్లు చంద్రకళ రాజేంద్ర గౌడ్,ప్రసన్న లత యాదయ్య, అనిత శ్రీనివాస్ గౌడ్,సోమ్లా నాయక్,మాధవి గోపాల్ గౌడ్, మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పెళ్లిరోజు సందర్భంగా అయ్యప్ప టెంపుల్ ఆలయానికి పది సీలింగ్ ఫ్యాన్లు ను బహుకరించిన ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్ చెన్నగళ్ల సందీప్ కుమార్



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 22 నగర నిజం నందిగామ మండలం ఆదాబ్ హైదరాబాద్ దినపత్రిక పాత్రికేయుడు చెన్నగళ్ల సందీప్ కుమార్ దేవాలయానికి పది సీలింగ్ ఫ్యానులను విరాళంగా అందించేందుకు దేవాలయ కమిటీతో శనివారం ఒక ప్రకటనలో తెలిపి,చందాను రాశారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ ప్రసిద్ధి గాంచిన అయ్యప్ప దేవాలయం పునః నిర్మాణంలో తనవంతు భాగస్వామిని అవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దంపతుల పెళ్లిరోజు కానుకగా ఫ్యానులను బహుకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు జిల్లెళ్ళ బాల్ రెడ్డి,కోశాధికారి ఎదిరా శ్రీకాంత్ గౌడ్,మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ సర్పంచులు కొమ్ము కృష్ణ జిల్లెళ్ల వెంకట్ రెడ్డి,వంకాయలు రాంరెడ్డి,శ్రవణ్ పట్వారీ,మాజీ ఎంపిటిసిలు చంద్రపాల్ రెడ్డి,కుమారస్వామి గౌడ్,గురుస్వాములు హరిజీవన్,దేపల్లి అశోక్ గౌడ్,లక్ష్మయ్య యాదవ్,జిల్లెళ్ల రాంరెడ్డి,శేఖర్ రెడ్డి,మెక్కొండ కుమార్ గౌడ్, అంజి యాదవ్,శేఖర్ గౌడ్,ఎంకిర్యల నర్సింహ,చిన్నతుప్పర నర్సింహ,జంగ అంజయ్య,కావలి జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఇలమ్మ విశ్వవిద్యాలయంలో 25% సౌర విద్యుత్ వ్యవస్థను ప్రారంభం

● మూడు నెలల సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌ను పూర్తి చేసిన 55 మంది డేటా సైన్స్ విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం



హైదరాబాద్, మార్చి 22 ( నగరనిజం న్యూస్ ) నగరంలోని కోటిలోని వీరనారి చాకలి ఇలమ్మ విశ్వవిద్యాలయం (గతంలో మహిళల విశ్వవిద్యాలయ కళాశాల) తన క్యాంపస్‌లో 25 KW సౌర విద్యుత్ వ్యవస్థ సంస్థాపనను ఏర్పాటు చేసి ప్రారంభించింది, ఇది స్థిరత్వం మరియు పునరుత్పాదక ఇంధన స్వీకరణ వైపు ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. ఇది డేటా సైన్స్, స్వల్పకాలిక కోర్సును పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను కూడా అందించింది. ఈ రెండు కార్యక్రమాలకు డిబియస్ టెక్ ఇండియా మద్దతు ఇచ్చింది. ఈ చొరవ పర్యావరణ స్థిరత్వాన్ని ప్రోత్సహించడంతో పాటు విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గిస్తుందని భావిస్తున్నారు. సౌరశక్తి, దాని కార్యకలాపాలు మరియు స్థిరమైన భవిష్యత్తును సృష్టించడంలో దాని విస్తృత ప్రభావం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు నగరంలో అమలు చేసే సంస్థ యునైటెడ్ వే విడుదల చేసిన ప్రెస్ నోట్ పేర్కొంది. డేటా సైన్స్‌లో మూడు నెలల ఇంటెన్సివ్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన 55 మంది మహిళా విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేయబడ్డాయి. పాఠ్యాంశాల్లో పైథాన్ ప్రోగ్రామింగ్, డేటా అనలిటిక్స్ మరియు మెషిన్ లెర్నింగ్‌పై మాడ్యూల్స్ ఉన్నాయి, ఇవి ఆధునిక శ్రామిక శక్తికి అవసరమైన సాంకేతిక నైపుణ్యాలతో పాల్గొనేవారిని సన్నద్ధం చేస్తాయి. ఈ పరివర్తనాత్మక చొరవను స్పాన్సర్ చేసినందుకు డిబియస్ టెక్ ఇండియాకు మరియు ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంలో వారి అమూల్యమైన మద్దతు కోసం యునైటెడ్ వే హైదరాబాద్‌కు విశ్వవిద్యాలయం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ ప్రయత్నాలు క్యాంపస్‌లో స్థిరత్వాన్ని పెంపొందించేటప్పుడు అత్యాధునిక జ్ఞానంతో విద్యార్థులను శక్తివంతం చేయాలనే నిబద్ధతను నొక్కి చెప్పారు.

# ప్రజలకు సేవ చేయడం అదృష్టం

● ట్రైనీ కలెక్టర్ గా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఉమా హారతి

● ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మంచి సేవలు అందించాలి

● జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 22 నగరనిజం : ప్రభుత్వ ఉద్యోగం లో ఉన్నత స్థానం లో ఉండి ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవలు అందించడం అదృష్టం గా భావించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం సాయంత్రం కల్లెక్టేట్ కార్యాలయ కాన్ఫరెన్సు హాలు నందు వికారాబాద్ జిల్లా లో ఒక సంవత్సరం ట్రిని కలెక్టర్ గా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకొని వెళ్ళుతున్న ఉమాహారతి వీడుకోలు సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణా క్యాడర్ లో మంచి పోస్టింగ్ ఇచ్చి, ప్రభుత్వ ఉద్యోగిగా సర్వీసు చేయడం అదృష్టమని , ప్రజలకు ఉపయోగపడే విదంగా పనులు చేసే నిర్ణయాలు ఉండాలని, ప్రభుత్వ ఉద్యోగిగా విదులలో చేరినప్పటి నుండి పదవి విరమణ పొందే వరకు కూడా అదే చిరునవ్వు తో పని చేయాలనీ , అసోషియేషన్ , మీడియా , ఉద్యోగులను కలుపుకొని ఫ్రెండ్లీ పరిపాలన అందించే విదంగా ముస్డుకేల్లలని , సర్వీసు తో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ సభ్యులను చూడాల్సి ఉంటుందని అన్నారు. రెవెన్యు , మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి గా మంచి సేవలు అందించారని , ఇంకా ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మంచి సేవలు అందించాలని ,వికారాబాదు జిల్లా ను గుర్తుపెట్టుకోవాలని ఈ సందర్భంగా అయన అన్నారు. ట్రిని కలెక్టర్ ఉమహారతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి అధ్వర్యంలో ఏ సమస్య రాకుండా శిక్షణ పూర్తి చేసుకున్నానని ,జిల్లా కలెక్టర్ గారు ముందు నుండి నమ్మకం తో పనులు చేయించరన్నారు. ఎం ఆర్ ఓ దౌల్తాబాద్ మూడు నెలలు,ఎం పి డి ఓ పరిగి ఒక నెల, శిశు సంక్షేమ శాఖ అధికారిగా రెండు నెలలు పూర్తి బాధ్యతలు నిర్వహించి, రెవెన్యు సర్వీసు నిర్వహించడం మంచి అనుభవం వచ్చిందని , ఈ సందర్భంగా అందరికి అభినందనలు తెలిపారు. అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్ , సుదీర్ ఆర్ డి ఓ వాసు చంద్ర, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డి ఇ ఓ రేణుక దేవి,ఎస్సి వెల్ఫేర్ అధికారి మల్లేశం, హనుమంత్ రావు, జయసుధ ఈ సందర్బంగా ఆమె తో ఉన్న సానిహిత్యాన్ని గుర్తు చేశారు. జిల్లా అధికారులు అభినందలను తెలిపి సన్మానం చేశారు.

# గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీలలో జోష్ నింపుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

● సంతోషం వ్యక్తం చేస్తున్న బీసీ ఉద్యమ నాయకుడు బయ్య వెంకటేశ్వర్లు యాదవ్



హైదరాబాద్ మార్చి 22 (నగరనిజం న్యూస్ ) 2028 బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా కదలిక తెస్తున్న తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ అన్ని పార్టీల సహకారం తీసుకుంటూ అన్ని పార్టీలను మెప్పించి ఒప్పించి మన వాటాను మనకు వచ్చే దిశగా అహర్నిశలు కృషి చేస్తున్నారు తీన్మార్ మల్లన్న పోరాడితే పోయేది ఏమీ లేదు బానిసత్వం తప్ప ఇంకెన్నాళ్లు పల్లకీలు మోద్దాం పల్లకి ఎక్కుదాం పరిపాలననిద్దాం మన తీన్మార్ మల్లన్న ఆశ ద్వేష శ్వాస బీసీ రాజ్యాధికారమే ఏకైక లక్ష్యం ఇవన్నీ సహకారం కావాలంటే మన ఓటే మన ఆయుధం బీసీ సమాజమా విద్యార్థులు విద్యావంతులు మేధావులు మహిళలు బీసీ మీడియా మిత్రులు అడ్వకేట్లు బీసీ సంపద వర్గాలు అందరం ఏకం కావలసిన సమయం ఆసన్నమైనది ఆలోచించి ధైర్యంగా ముందుకు అడుగు వేయండి ఇంకెన్నాళ్లు ఈ అగ్రకులాల ఆధిపత్యం మనమెటంతో మనకంత (హిస్సా వాటా) ( ఇజ్జత్ ఆత్మగౌరవం) ( హుకుమత్ అధికారం) అనే బిసి ఉద్యమ నినాదంతో ముందుకు వెళదాం అని గల్లీ నుండి ఢిల్లీ వరకు జోష్ నింపుతున్న మన ఉద్యమ నేత తీన్మార్ మల్లన్న బీసీ ఆత్మ గౌరవ పోరాటాన్ని ఉవ్వెత్తున ఉద్యమించాలని కోరుకుంటున్నాను ఎక్కడ తగ్గేదేలే బీసీ ఉద్యమనేత బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ పిలుపునిచ్చారు.

## నేడు రంగాపూర్, చలివేంద్ర గూడ గ్రామానికి ఎమ్మెల్యే రాక



**నేడు ఆదివారం ఉదయం 10 గంటలకు నందిగామ మండలం రంగాపూర్, చలివేంద్ర గూడెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమానికి శంకుస్థాపన చేయడానికి . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, వస్తున్నట్లు తెలిపిన రంగాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవపేట్ రవీందర్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మీడియా మిత్రులు అందరూ వచ్చి విజయం చేయాలని తెలిపారు.**

# సోదర భావానికి ప్రతీక ఇఫ్తార్

● ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు భాను చందర్ గౌడ్

● లింగారెడ్డి గూడా గ్రామంలో ఇఫ్తార్ విందు ని ఏర్పాటు చేసిన శాటిలైట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు



షాద్ నగర్ ప్రతినిధి 22 నగర నిజం ఫరూక్నగర్ మండల పరిధిలోని లింగారెడ్డి గూడ గ్రామంలో తోటి జర్నలిస్టు మిత్రుడు జీ తెలుగు విలేకరి ఖాజా పాష ( లడ్డు ) రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండటంతో, తోటి జర్నలిస్టులు లడ్డు స్వగ్రామమైన లింగారెడ్డి గూడ గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా శాటిలైట్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు భాను చందర్ గౌడ్ మాట్లాడుతూ ...ఈ ఇఫ్తార్ విందు సోదర భావానికి ప్రతీక అని, అందరం సోదర భావంతో ఐకమత్యం తో కలిసి ఉండాలని అన్నారు. ఈ ఇఫ్తార్ విందు లో లింగారెడ్డిగూడ గ్రామంలోని ముస్లిం సోదరులతో పాటు షాద్ నగర్ నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు 9 శివ, 5 భాను, నరసింహ, మారం చందు, శేఖర్ రెడ్డి, ఖాజా పాషా (లడ్డు),రజాక్, ఫయాజ్, చందు, ఆంజనేయులు,6 రాజేష్, 10 హరిశ్వర్ రెడ్డి లతో పాటు, గ్రామ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, భీశ్వ రామకృష్ణ, కాటి మల్లేష్, అశోక్, నరేందర్ రెడ్డి, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం పట్ల హర్షం

● బీసీ రిజర్వేషన్ 42 శాతాన్ని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ 9వ షెడ్యూల్ లో చేర్చాలి



ఖమ్మం : మార్చి 22,( నగర నిజం బ్యూరో ):ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించినందుకు కేంద్ర గ్రంధాలయంలో మిఠాయిలు పంపిణీ చేసి పూలే ప్రాంగణంలో టపాసులు కాల్చారు . ఈ సందర్భంగా తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్ మాట్లాడుతూ ఇక బీసీ ఉద్యమానికి వజ్రాయుధం దొరికినట్లేనని దీనితో మన పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు . కేంద్ర ప్రభుత్వం ఆమోదం ముద్రవేసి రాజ్యాంగ 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు . బీసీ లంతా ఒక తాటి మీదకు వచ్చి ఐకంగా ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో చేకూరి చైతన్య , జి.నరేందర్ , తీగల రాము తదితరులు పాల్గొన్నారు .

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం : మార్చి 22, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం,తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన దిరిశాల.క్రూపమ్మ సావిత్రి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి దశ దిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకి శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్.వారితో పాటు ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు రాయల.కృష్ణవేణి శేష్ రెడ్డి,నవీన్,అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ సిద్ధి లింగేశ్వర స్వామి ఆశీర్వాదం తీసుకున్న టిఆర్ఎస్ నాయకులు



**నారాయణపేట, మార్చి 22, ( నగర నిజం ): శ్రీ శ్రీ శ్రీ సిద్ధి లింగేశ్వర పశ్చిమాద్ర విరక్త మఠం నేరేడు గోమ్ స్వామి వారిని శనివారం వారి మఠంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నర్సింహా గౌడ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్దలు కొత్త శ్రీనివాస్ గుప్తా, మక్తల్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఏ. మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# రిటైడ్ హెడ్మాస్టర్ బాలబ్రహ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన



● బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు వజ్రాల రమేష్

వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 21వనపర్తి జిల్లా కేంద్రంలో నీ , బందారు నగర్ కి చెందిన బాలబ్రహ్మ రిటైడ్ హెడ్మాస్టర్ గుండె నొప్పితో చనిపోవడం జరిగింది విషయం తెలుసుకున్న 24 వ వార్డ్ ప్రజాసేవకుడు వజ్రాల రమేష్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు అర్పించారు.ఇట్టి కార్యక్రమం లో తోట బాలరాజు,ట్రైలర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# వికారాబాద్ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ నూతన అధ్యక్షులుగా తలారి నరేందర్ నియామకం





నగరనిజం తాండూర్ ప్రతినిధి మార్చి 22 :వికారాబాద్ జిల్లా బహుజన్ సమజ్ పార్టీ నూతన అధ్యక్షులుగా తలారి నరేందర్ ను నియమిస్తున్నట్లు ఆ పార్టీ సెంట్రల్ కో-ఆర్డినేటర్ దాగిల్ల దయానందరావు, స్టేట్ జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ ముదిరాజ్, గుండెల ధర్మేందర్ తెలిపారు. వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం పరిధిలోని బషీరాబాద్ మండలం ఖాసీంపూర్ గ్రామానికి చెందిన తలారి నరేందర్ కు శనివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నియామక పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. మహనీయుల ఆశయ సాధనకై కాన్సిరాం పని విధానమే శరన్యమని.. రాబోయే రోజుల్లో యువత ప్రతి ఒక్కరు బహుజన రాజ్యస్థాపనకై , రాజ్యాధికార ఆకాంక్ష ప్రతి ఒక్కరి బాధ్యత ఉందన్నారు. నిర్మాణాత్మక కార్యక్రమాల్లో నిమగ్నమై రాబోయే బహుజనుల పిల్లలకు బహుజన రాజ్యస్థాపనను అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు నరేందర్ కృషి చేయాలని వారు సూచించారు. తనపై నమ్మకంతో బాధ్యతగా వికారాబాద్ జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులుగా నియమించిన సెంట్రల్ నాయకత్వానికి ,రాష్ట్ర నాయకత్వానికి ,బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలకు బహుజన జన సమూహాముకు కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన అధ్యక్షులు నరేందర్ మరోవైపు.. వికారాబాద్ జిల్లాలో పార్టీని సంస్థాగతంగా, నిర్మాణాత్మకంగా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ రాష్ట్ర పార్టీ అప్పజెప్పిన బాధ్యతను పూర్తిస్థాయిలో నెరవేర్చే దిశగా కృషి చేస్తానని తలారి నరేందర్ స్పష్టం చేశారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చిన అజిలాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు నిధులు మంజూరు

● మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా మంజూరైన కాపీని అందుకుంటున్న ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ( జిఎంఆర్)



మహబూబ్నగర్ జిల్లా: నగర నిజం మార్చి 21( ప్రతినిధి ఎర్రమను బాలరాజు): దేవరకద్ర నియోజకవర్గం : దేవరకద్ర మండలం లో ప్రఖ్యాతిగాంచిన కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ కు దగ్గరలో ఉన్న అదవి అజిలాపూర్ గ్రామానికి సాగునీరు రాక ఆ ప్రాంతం ఎడారిని తలపిస్తుండడంతో.నాడు ప్రతిపక్ష నాయకుడిగా, ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆ ప్రాంత ప్రజల కష్టాలను చూసి, చలించిపోయి.అజిలాపూర్ గ్రామానికి నీళ్లు తీసుకువస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి, గెలిచిన మరుక్షణం నుండి పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తూ, అజిలాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ కు 32 కోట్ల 5 లక్షల రూపాయలు శనివారం నాడు విడుదల చేయించడం జరిగింది అడివి అజలాపూర్ గ్రామ ప్రజల కష్టాలను ముఖ్యమంత్రి మరియు ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి అజిలాపూర్ ప్రజల ఎన్నో సంవత్సరాల కల అయినటువంటి అజిలపురం లిఫ్ట్ ఇరిగేషన్ సాధించి శుక్రవారం నాడు ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు. ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా జోవో అందుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి (జి ఎం ఆర్) ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి కి, మంత్రి శ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి దేవరకద్ర ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేసిన ఎమ్మెల్యే జియంఆర్

# బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్ సామాజిక సేవ

● తొండుపల్లి వద్ద హైవే పై సీసీ కెమెరాల ఏర్పాటు కోసం 40 వేల విరాళం ఇచ్చిన కొండా

● శంషాబాద్ ఏసీపీ శ్రీనివాసరావు చేతుల మీదుగా సీసీ కెమెరాలను ప్రారంభించేందుకు పోలీసుల సన్నాహాలు





రాజేంద్రనగర్, మార్చి 22(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో భారతీయ జనతా పార్టీ చురుకైన నేతగా ఎదిగిన కొండా పరమేష్ సామాజిక సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శంషాబాద్ రూరల్ పోలీసుల విజ్ఞప్తి మేరకు హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై తొండుపల్లి వద్ద ప్రజా ప్రయోజనాల రీత్యా సీసీ కెమెరాల ఏర్పాటు కోసం తన వంతు సాయంగా 40 వేల విరాళాన్ని అందించి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి ప్రాంతానికి చెందిన బీజేపీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ సామాజిక సేవా కార్యక్రమాలతో అందరిని ఆకర్షిస్తున్నారు. ఇప్పటికే వివిధ సామాజిక సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న కొండా పరమేష్ గౌడ్...యువతను క్రీడల్లో రాణించేలా ప్రోత్సాహం అందించడానికి తన వంతు సహకారం అందిస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. తాజాగా హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి విస్తరణ నేపథ్యంలో తొండుపల్లి వంతెనపై ప్రజా ప్రయోజనాల రీత్యా సీసీ కెమెరాల ఏర్పాటుకు పరమేష్ గౌడ్ ముందుకు వచ్చారు. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు సామాజిక బాధ్యతగా భావించి సీసీ కెమెరాల ఏర్పాటుకు తన వంతు సాయంగా 40 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ నేపథ్యంలో కొండ పరమేష్ గౌడ్ అందించిన ఆర్థిక సాయంతో తొండుపల్లి వంతెన వద్ద పోలీసులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సీసీ కెమెరాల ట్రయల్ రన్ కొనసాగుతున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు. ట్రైయల్ రన్ పూర్తికాగానే శంషాబాద్ ఏసీపీ శ్రీనివాసరావు చేతుల మీదుగా సీసీ కెమెరాలను ప్రారంభించనున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు. మరోవైపు సామాజిక బాధ్యతగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సాయం అందించిన కొండా పరమేష్ గౌడ్ ను శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి అభినందించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ కొండా పరమేష్ గౌడ్ ను ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవకు ముందుకు రావాలని ఆయన సూచించారు.

**● కొండా పరమేష్ గౌడ్ పై ప్రజల ప్రశంసల జల్లు**

సామాజిక సేవే లక్ష్యంగా పెట్టుకొని తొడుపల్లి వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన బీజేపీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ ను స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో పరమేష్ గౌడ్ ను ఆదర్శంగా తీసుకోవాలని వారు సూచిస్తున్నారు.




# ఎమ్మెల్యే సహకారంతో 21 వార్డ్‌లో కల్మూరి నరసింహ ను పరామర్శించిన పలువురని సమస్యలను అడిగి తెలుసుకున్న

● టీపీసీసీ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధ్యారపోగు వెంకటేష్ - ఎస్సీ ఎస్టీ మానిటర్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 21 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు): వనపర్తి వనపర్తి పట్టణం ఎస్సీ వాడ 21వ వార్డుకు చెందిన కల్మూరి నరసింహ కి కొన్ని రోజుల క్రితం కిందపడి కాలు ఫ్యాచర్ కావడం జరిగింది శనివారం నాడు విషయం తెలుసుకున్న 21వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ వార్డు మహిళా అధ్యక్షురాలు గంధం చిట్టెమ్మ వార్డుకు చెందిన వనపర్తి జిల్లా ఎస్సీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ గంధం నాగరాజు కొమ్ముటిల్లు గంధం రవి శ్రీ ఈరపోగు అంజి గంధం అన్నపూర్ణ అందరూ కలిసి కల్మూరి నరసింహ ఇంటి దగ్గరికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య క్షేమాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది వారు త్వరగా కోలుకోవాలని వారికి అండగా ఉంటామని మనోధైర్యం ఇవ్వడం జరిగింది

# శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల ఆందోళన

● శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకోకుండానే బెంగళూరు వెళ్ళిపోయిన ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ విమానం

● విమానాశ్రయంలో బెంగళూరు వెళ్లాల్సిన ప్రయాణికులు ఆందోళన

● శంషాబాద్ విమానాశ్రయంలో రన్వే పై ల్యాండింగ్ కు అనుమతి లభించకపోవడంతో విమానం బెంగళూరుకు మళ్లింపు



రాజేంద్రనగర్, మార్చి 22(నగరనిజం ప్రతినిధి):హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ విమానం ఆలస్యం కారణంగా శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. శ్రీనగర్ నుండి హైదరాబాద్ మీదుగా బెంగళూరు వెళ్లాల్సిన విమానం హైదరాబాద్ లో ల్యాండింగ్ కాకుండా నేరుగా బెంగుళూరుకు వెళ్లిపోవడంతో ప్రయాణికులు అధికారుల తీరుపై నిప్పులు జరిగారు. వివరాల్లోకి వెళితే.... శనివారం నాడు శ్రీనగర్ నుండి హైదరాబాద్ మీదుగా బెంగళూరు వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా ఎక్స్ విమానం శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండింగ్ కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్లడానికి సుమారు 150 మంది ప్రయాణికులు టికెట్లు బుక్ చేసుకున్నారు. ఇందుకు సంబంధించి శనివారం ఉదయం సంబంధిత ఎయిర్ లైన్స్ అధికారులు ప్రయాణికులకు బోర్డింగ్ పూర్తి చేశారు. అధికారులు బోర్డింగ్ పూర్తి చేసినప్పటికీ బెంగళూరు వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ విమానం జాడ లేకపోవడంతో రెండు గంటలపాటు పడిగాపులు కాసిన ప్రయాణికులు.... అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్లాల్సిన విమానం శంషాబాద్ విమానాశ్రయంలో సిద్ధంగా లేనప్పటికీ అధికారులు బోర్డింగ్ పూర్తి చేయడం పట్ల మండిపడ్డారు. విమానం అందుబాటులో లేనప్పుడు బోర్డింగ్ ఎలా చేస్తారు అని వారు అధికారులు తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

**● రన్వే సిద్ధంగా లేకపోవడంతో విమానం బెంగళూరుకు మళ్లింపు...!**

అయితే హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ విమానం వాస్తవానికి శ్రీనగర్ నుండి హైదరాబాద్ చేరుకోవాల్సి ఉంది. అయితే శ్రీనగర్ నుండి ఢిల్లీ మీదుగా హైదరాబాద్ చేరుకున్న ఈ విమానం శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండింగ్ చేసే సమయానికి రన్వే సిద్ధంగా లేకపోవడంతో అధికారులు విమానాన్ని బెంగళూరు విమానాశ్రయానికి మళ్ళించారు. దీంతో హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్లడానికి టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులు గంటల తరబడి శంషాబాద్ విమానాశ్రయంలో పడిగాపులు కాయాల్సి వచ్చింది. గంటల తరబడి విమానాశ్రయంలో పడిగాపులు కాసినప్పటికీ సంబంధిత ఎయిర్ లైన్స్ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పేరుకు అధికారులతో వారు వాగ్వాదానికి దిగారు.

# జిల్లాలోని ఐటీ టవర్ నిర్మాణం కొరకు వెంటనే స్థలానికి సేకరించి నివేదిక ఇవ్వాలి

● జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 21(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) : శనివారం నాడు జిల్లా కేంద్రంలోని నాగవరం శివారులో ఐటీ టవర్ నిర్మాణం కోసం ఇదువరకు ప్రతిపాదించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రవణ్ కుమార్ తో కలిసి సందర్శించారు. సంబంధిత స్థలం ఐటీ టవర్ నిర్మాణానికి అన్ని విధాలుగా అనువైనదేనా కాదా అనే విషయంపై పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఐటీ టవర్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలానికి సంబంధించి మరోసారి సర్వే చేసి నివేదిక సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, సర్వే అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రయాణికుల ముసుగులో ఆటో ఎక్కారు... డ్రైవర్ కు టోకరా వేసి ఆటోతో పరారయ్యారు...

● పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు బ్రహ్మ యాదవ్

● ఆటో చోరీకి పాల్పడ్డ ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన శంషాబాద్ పోలీసులు


● నిందితులు మహమ్మద్ రషీద్, షేక్ హసనుద్దీన్, మహమ్మద్ ఆరిఫ్ ను రిమాండ్‌కు తరలింపు









రాజేంద్రనగర్, మార్చి 22(నగరనిజం ప్రతినిధి): ప్రయాణికుల ముసుగులో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు ఆగంతకులు నిర్మానుష్య ప్రదేశానికి చేరుకోగానే ఆటో డ్రైవర్లు బెదిరించి ఆటోతో పలాయనం చిత్తగించారు. దీంతో బాధితుడు బ్రహ్మ యాదవ్ శంషాబాద్ రూరల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితుల ఆట కట్టించారు. ఈ మేరకు ముగ్గురు నిందితులను అరెస్టు చేసి ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి శనివారం నాడు ప్రకటించారు. సీఐ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం.... హైదరాబాదులోని మేడిపల్లి ప్రాంతానికి చెందిన బ్రహ్మయాదవ్ టీజీ11, టీ 0320 నంబరు గల ప్యాసింజర్ ఆటోను నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మహమ్మద్ రషీద్ (హైదరాబాద్ బండ్లగూడ వాసి), షేక్ హసనుద్దీన్ (బాలాపూర్ షాహీన్ నగర్ వాసి), మహమ్మద్ ఆరిఫ్ (షాహిన్ నగర్ బాలాపూర్ వాసి) అనే ముగ్గురు నిందితులు మార్చి 12వ తేదీన హైదరాబాద్ లోని ఉప్పల్ నుండి శంషాబాద్ మండలం లోని రాయన్నగూడ వెళ్లడానికి గాను రాపిడో రైడ్ కోసం ఆటో బుక్ చేసుకున్నారు. ఈ మేరకు రాత్రి 10 గంటల సమయంలో శంషాబాద్ సమీపం లోని రాయన్నగూడ వద్దకు రాగానే ముందుగా వేసుకున్న పథకం ప్రకారం నిందితులు ముగ్గురు టాయిలెట్ వస్తున్నదని చెప్పి ఆటోను పక్కకు ఆపించారు. ఆ తర్వాత డ్రైవర్ బ్రహ్మ యాదవ్ ను బెదిరించి ఆటో తో సహా పరారయ్యారు. దీంతో బాధితుడు శంషాబాద్ రూరల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రత్యేక బృందాలను రంగం లోకి దింపి శనివారం నాడు ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు. చోరీకి గురైన ఆటోను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కు (జ్యుడీషియల్ కస్టడీ కి) తరలించినట్లు ఆయన తెలిపారు.

**● గతంలో చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్పడ్డ నిందితులు - సీఐ నరేందర్ రెడ్డి**

అయితే ఆటో చోరీ కేసులో పట్టుబడ్డ ముగ్గురు నిందితులు గతంలో చైన్ స్నాచింగ్ దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చినట్లు సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు. జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చిన నిందితులు ఏ మాత్రం మార్చుకోకుండా నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించినట్లు ఆయన వివరించారు.

# నిలువు రాళ్ళను సందర్శించిన మదర్స్ ల్యాప్ హైస్కూల్ విద్యార్థులుతో -ప్రిన్సిపాల్




వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 21(ప్రతినిధి ఎర్ర మన్ను బాలరాజు) : వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ విద్యార్థులు మరియు ప్రిన్సిపల్ అబ్దుల్ ముబీన్ మరియు ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్ రావు శనివారం రోజున నారాయణపేట జిల్లా కేంద్రంలోని ముడుమూరు గ్రామంలో ఉన్న చారిత్రాత్మకమైన నిలువురాళ్ళను సందర్శించారు, ఈ కార్యక్రమంలో ప్లానిటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్ రావు మాట్లాడుతూ మన పూర్వీకులకు కొన్నివేల సంవత్సరాల క్రితమే విజ్ఞాన శాస్త్రం పై అవగాహన కలిగి ఉన్నారని అందులో భాగంగానే ఇక్కడ నిలువు రాళ్ళను ప్రతిష్ఠించారని అన్నారు ఈ నిలువురాళ్ల ఆధారంగా కాలాన్ని, సమయాన్ని, మరియు ఋతువులను గుర్తించే వారని, అలాగే ఆకాశంలో నక్షత్రాలను పోలిన సప్తర్షి మండలాన్ని ఇక్కడి రాళ్లపై చెక్కారని తెలిపారు, త్వరలోనే ఈ నిలువు రాళ్లకు ప్రపంచ వారసత్వ గుర్తింపు దక్కుతుందని అన్నారు, పాఠశాల విద్యార్థులకు వీటిపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టేమని మాట్లాడారు. అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ కు చేరుకొని విద్యార్థులకు సైన్స్ పై అవగాహన కల్పించారు, సోలార్ సిస్టం (సౌర కుటుంబం), మరియు అంతరిక్ష కేంద్రం, స్పేస్ లో ఆస్ట్రోనాట్ల జీవన విధానం, ఇటీవల సునీత విలియమ్స్ చేపట్టిన అంతరిక్ష యానం గురించి మాట్లాడారు, మరియు విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అబ్దుల్ ముబీన్ మరియు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# రాజకీయ గురువుల ఆశీస్సులు తీసుకున్న పంతంగి రాజ్ భూపాల్ గౌడ్

- బీజేపీ రాష్ట్ర నేతలు డాక్టర్ ప్రేమ్ రాజ్, అంజన్ కుమార్ గౌడ్ ఆశీస్సులు తీసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు
- ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ పార్టీకి జిల్లా అధ్యక్షుడి గా ఎంపిక కావడం గర్వంగా ఉందని ప్రకటన




రాజేంద్రనగర్, మార్చి 22(నగరనిజం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీకి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ తన రాజకీయ గురువులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు రాజ్ భూపాల్ గౌడ్ శనివారం నాడు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నేతలు డాక్టర్ ప్రేమ్ రాజ్ (బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు), అంజన్ కుమార్ గౌడ్ (బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు) ను మర్యాదపూర్వకంగా కలుసుకొని వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర నేతలు డాక్టర్ ప్రేమ్ రాజ్, అంజన్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఆయన... వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నేత పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వివిధ నియోజకవర్గాలకు చెందిన ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు నూతన అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలవడానికి శంషాబాద్ ప్రాంతానికి క్యూ కట్టారు. ఈ తరుణంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ శనివారం నాడు రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ప్రేమ్ రాజ్ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైనందున ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ లో నివాసముండే భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు, రాష్ట్ర నేత అంజన్ కుమార్ గౌడ్ నివాసానికి వెళ్లిన రాజ్ భూపాల్ గౌడ్..... ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆశీస్సులు తీసుకున్నారు. తనకు రాజకీయ ఓనమాలు నేర్పించిన రాజకీయ గురువులను మర్యాదపూర్వకంగా కలుసుకొని వారి ఆశీస్సులు తీసుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా రాజ్ భూపాల్ గౌడ్ ప్రకటించారు.పార్టీలోని సీనియర్ నాయకుల సలహాలు సూచనలను తీసుకుంటూ రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన ప్రకటించారు.

# పంతంగి రాజ్ భూపాల్ గౌడ్‌ను ఘనంగా సన్మానించిన ఉమామహేశ్వరి రెడ్డి

- జిల్లా అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకురాలు



రాజేంద్రనగర్, మార్చి 22(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం చెందిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకురాలు ఉమామహేశ్వరి రెడ్డి శనివారం నాడు ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బీజేపీ పార్టీకి రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడుగా నియమితులైన సందర్భంగా పంతగి రాజ్ భూపాల్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఉమామహేశ్వరి రెడ్డి... ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. వీర తిలకం దిద్ది ఆల్ ది బెస్ట్ చెప్పారు. మరోవైపుపార్టీ అధిష్టానం యువ నాయకుడికి రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పగ్గాలు కట్టబెట్టడం పట్ల ఆమె ఆనంద వ్యక్తం చేశారు. రాజ్ భూపాల్ గౌడ్ సారధ్యంలో రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ మరింత పటిష్టవంతంగా తయారవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. రాజ్ భూపాల్ గౌడ్ సారధ్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఉమామహేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# వనపర్తి పట్టణంలోని 9వ వార్డ్‌లో సిసి రోడ్లు - డ్రైనేజ్ -పనులను వెంటనే పరిష్కరించాలి

- అఖిల భారత మహిళా సంఘం (ఐద్వా ) జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మి డిమాండ్



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 21(ఎర్రమను బాలరాజు) : వనపర్తి జిల్లా కేంద్రంలో లక్ష్మీనరసింహ కాలినిలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా దృష్టికి రావడంతో ఆధ్వర్యంలోన వార్డ్ లో పలు సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ. లక్ష్మి మాట్లాడుతూ సర్వేలో అనే క సమస్యలు మా దృష్టికి రావడం జరిగింది భాష నాయక్ ఐదు సంవత్సరాలు గెలిచి ఒక్క పని చేయలేదు కాబట్టితొమ్మిదో వార్డు భగీరథ ఫంక్షన్ హాల్ ఏరియాసిసి రోడ్లు డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది వాన కాలము వస్తే రోడ్లమీద తీవ్రంగా నీళ్లు మల్లుకుంటాయి బయటికి కూడా రాలేని పరిస్థితుల ఉన్నానని వార్డ్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది కాబట్టి వెంటనే కమిషనర్ జోక్యం చేసుకొని సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మించాలని కోరుచున్నాము అదేవిధంగా లక్ష్మీనరసింహ కాలిని గుడి ముందు ఒక విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని ఆ వార్డు లైన్మెన్ కు ఎన్నోసార్లు చెప్పడం జరిగింది అయినా పట్టించుకోలేదు కాబట్టి ఒరిగింది దాన్ని కూడా వానకాలం గాలికి విరిగిపడే అవకాశం ఉంది కాబట్టి వెంటనే ఆ సమస్య కూడా పరిష్కరించాలని కోరుతున్నాను. లేనియెడల అఖిలభారత మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో అందరి ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని మాట్లాడం జరిగింది. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి రేణుక, అప్పు, వెంకటమ్మ, అరుణ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# దీపు మరణానికి కారణమైన దుర్గాప్రసాద్ అలియాస్ బన్నీని కఠినంగా శిక్షించాలి

- ప్రభుత్వాధికారులు, రాజకీయ నాయకులు స్పందించాలి.
- సమాజంలో ట్రాన్స్ జెండర్ ( హిజ్రా)లకు చట్టపరమైన హక్కులు కల్పించాలి
- ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- ట్రాంజెండర్( హిజ్రా ) వికారాబాద్ జిల్లా అధ్యక్షురాలు రమ్యశ్రీ ఉపాధ్యక్షురాలు అక్షయ ప్రిన్స్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 22 నగర నిజం : ఈనెల 19వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లిలో దీపు అనే ట్రాన్స్ జెండర్ (హిజ్రా) హత్యకు గురైన సంఘటనను ఉద్దేశించి వికారాబాద్ జిల్లా ట్రాన్స్ జెండర్(హిజ్రా) కమ్యూనిటీ అధ్యక్షురాలు రమ్యశ్రీ, ఉపాధ్యక్షురాలు అక్షయ ప్రిన్స్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలో నిరసన వ్యక్తం చేశారు. వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బిజేఆర్ చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నిరసనతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ చౌరస్తా వద్ద వికారాబాద్ జిల్లా అధ్యక్షురాలు రమ్యశ్రీ, ఉపాధ్యక్షురాలు అక్షయ ప్రిన్స్ మాట్లాడుతూ సాధారణ బ్రతుకులో నుంచి ట్రాన్స్ జెండర్ ( హిజ్రా )గా మారి అనేక కష్టాలు, అవమానాలు పడుతూ సమాజంలో బ్రతుకుతున్న మా బ్రతుకుల్లోకి ఆస్తి కోసం ప్రేమ పేరుతో మోసగించి చివరికి కొందరు మమ్మల్ని కడతేర్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్ జెండర్స్ ( హిజ్రా ) వీరికి ఎలాంటి బ్యాగ్రౌండ్ ఉండదని ఎన్నుకొని ఆస్తి చేజిక్కించుకున్న తర్వాత హత్య చేయడం జరుగుతుందని, ఈ విధంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లిలో దీపును దుర్గాప్రసాద్ అలియాస్ బన్నీ హత్య చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మరొకసారి జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీపును ప్రేమ పేరుతో మోసం చేసి ఈనెల 19వ తేదీన దుర్గాప్రసాద్, అలియాస్ బన్నీ హత్య చేయడం జరిగిందని పేర్కొన్నారు.

**● దీపును శరీరాన్ని మూడు భాగాలుగా చేసిన దుర్గాప్రసాద్**

దీపు అనే ట్రాన్స్ జెండర్ ను ( హిజ్రా ) దుర్గాప్రసాద్ అలియాస్ బన్నీ ఆమె శరీరాన్ని మూడు భాగాలుగా చేయడం జరిగిందన్నారు. దీపు శరీరంలో తలభాగం వేరుచేసి, మొండెము, కాళ్లు చేతులను వేరు చేయడం జరిగిందన్నారు. ట్రాన్స్ జెండర్( హిజ్రా )పై జరిగిన ఈ హత్యను గురించి ఇప్పటివరకు ఏ ఒక్క ప్రభుత్వ అధికారి గానీ రాజకీయ నాయకులు గానీ స్పందించకపోవడం విడ్డూరమన్నారు. సమాజంలో మా బ్రతుకులు అంతంత మాత్రమే ఉన్నా కానీ ఇలాంటి హత్యలు జరుగుతున్న సమయంలో ఏ ఒక్కరు కూడా స్పందించకపోవడం చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ సమాజంలో ప్రతి ఒక్కరికి హక్కులు ఉన్నాయి, జంతువులకు కూడా హక్కులు ఉన్నాయి ట్రాన్స్ జెండర్ ( హిజ్రా )లకు లేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. పవన్ కళ్యాణ్ జనసేన లో ట్రాన్స్ జెండర్స్ ( హిజ్రా ) ఎంతగానో పనిచేసిన వారు ఇంతవరకు స్పందించకపోవడం విడ్డూరమని ఆవేదన వ్యక్తం చేశారు.

**● తల్లిదండ్రులను పోషించుకోవడం కోసమే దీపు ట్రాన్స్ జెండర్ ( హిజ్రా )గా మారాడు**

దీపు తన తల్లిదండ్రులను పోషించుకోవడం కోసం హిజ్రాగా మారవలసి వచ్చిందని అన్నారు. ఈ హత్యతో వారి కుటుంబం రోడ్డున పడవలసిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దీపు హత్యకు గురి కావడం వారి కుటుంబ బాధ్యత ఇప్పుడు ఎవరు తీసుకోవాలని ప్రశ్నించారు. ఇది ఎవరు కూడా జీర్ణించుకోలేని పరిస్థితి అని పేర్కొన్నారు. 8 సంవత్సరాల క్రితం ట్రాన్స్ జెండర్ ( హిజ్రా )కు ఇలాంటి సంఘటననే జరిగిందని అన్నారు. మద్యం మత్తులో హత్య చేసిన గాని కేసుకు సంబంధించి ఇప్పటివరకు ఎవరు కూడా ఎలాంటి చర్యలు తీసుకున్నారు అయోమయ స్థితిలో ఉన్నామని అన్నారు. సమాజంలో మనుషులందరి మధ్య ఉనికిని కాపాడుకోవడానికి మేము ఎంత శోభను అనుభవిస్తున్నామో చెప్పలేనిదని అన్నారు. ఒక ఆడపిల్లకు ఇలాంటి పరిస్థితి జరిగితే ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు అందించి న్యాయం జరిగేంతవరకు పోరాటాలు చేస్తారు కానీ ట్రాన్స్ జెండర్( హిజ్రా) ఇలాంటి సంఘటన జరిగితే ఎందుకు స్పందిస్తాలేరో అర్థం కావడం లేదు అన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్ జెండర్స్ ( హిజ్రా)లకోసం చట్టాలను అమలు చేయాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు, నాయకులు స్పందించి దీపును హత్య చేసిన దుర్గాప్రసాద్ అలియాస్ బన్నీకి శిక్ష పడేంతవరకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంధ్య, కావ్య, వికారాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ట్రాన్స్ జెండర్స్( హిజ్రా ) తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ పాల్పడుతున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి

- జిల్లా ఎస్పీ కి వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘాల నాయకులు



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 21(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) : యువతను బెట్టింగ్ కి ఆకర్షితులను చేస్తూ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు వై మరియు టీజీవిపి విద్యార్థి నాయకులు తరఫునుండి శనివారం నాడువనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలోనీ మర్యాద పూర్వకంగా కలిసి ఎస్పి రావుల గిరిధర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థుల నాయకులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో జిల్లాలో యువత పెద్ద ఎత్తున ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ బెట్టింగ్ కి ఆకర్షితమవుతున్నారు. ఈ బెట్టింగ్ కారణంగా యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. చదువును నిర్లక్ష్యం చేయడం అప్పుల్లో కూరుకుపోవడం కుటుంబాలపై భారం వేయడం వంటి అనేక సమస్యలు ఎదురవుతున్నాయి ఈ బెట్టింగ్ ప్రభావంతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉంది. కొంతమంది ముట్టాలు యువతను ప్రోత్సహిస్తూ వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని భారీగా లాభాలు పొందుతున్నట్లు సమాచారం కాబట్టి ఈ బెట్టింగ్ను నియంత్రించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని మేము కోరుకుంటున్నాము. పోలీసు విభాగం ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బెట్టింగ్ నిర్వాహకులపై కఠిన చర్యలుటే యువతను రక్షించ వచ్చని అన్నారు.ఈ అంశంపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించి దీనిపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటామని అన్నారు ,ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు దివాకర్ యాదవ్ మహేష్ అశోక్ చింటూ ఎన్ ఎస్ యు ఐ నాయకులు జిల్లా అధ్యక్షుడు రోహిత్ తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజివిపి)జిల్లా అధ్యక్షుడు వంశీ యాదవ్ నగర అధ్యక్షుడు శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కాసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఇశ్రాయపల్లి గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులకు భూమి పూజ



కల్వకుర్తి: నగర నిజం మార్చి 21(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామపంచాయతీ పరిధిలోని శనివారం నాడు ఇస్రాయపల్లి గ్రామంలో ఎస్సీ సభ్ప్లాన్ నిధులు (యు.జి.సి) ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ఐదు లక్షల రూపాయల 500 000-రూ అండర్ డ్రైనేజ్ పనులను భూ పూజలు పాల్గొని పనులను ప్రారంభించిన ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు గ్రామానికి డ్రైనేజ్ పనులను సహకరించినందుకు ఎమ్మెల్యే తలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకుల తరఫునుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, భూమి పూజల్లో పాల్గొన్నవారు ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజీజ్ ,మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు ,వి. రాజు, పులిజాల విష్ణు, మిడత రమేష్, ఆఫ్తాబ్,ఇస్రాయపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం,వెంకటేష్, శ్రీశైలం, జంగయ్య, కిరణ్, సాయి కిరణ్, బాలకృష్ణ, బాలస్వామి, నరేష్, లక్ష్మయ్య, రాములు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

- ప్రతి నిరుపేద కుటుంబానికి అందించేందుకు కృషి
- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేకర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, మార్చి 22 ( నగరనిజం ) : ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో ఆయన మాట్లాడుతూ...ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా చూస్తానని ప్రజలకు ఆయన తెలియజేశారు. ఇట్టి విషయంలో ఎటువంటి దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. తాను నిరుపేదలకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. ఎటువంటి సమయంలోనైనా ఆపద ఉన్నప్పుడు తాను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా చేదోడు,వాదోడుగా ఉంటానని చెప్పారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ తమ వంతుగా అండగా నిలుస్తానన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు చేకూరుతుందని చెప్పారు. అలాగే ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించినందుకు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టినందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఐపీఎల్ బెట్టింగ్స్‌కు పాల్పడితే చర్యలు

- యువతకు ఏసీపీ కేపీవీ రాజు హెచ్చరిక



ఇబ్రహీంపట్నం, మార్చి 22 ( నగరనిజం ) : ఐపీఎల్ మొదలైన సందర్భంగా బెట్టింగ్స్ కు యువత పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు హెచ్చరించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... బెట్టింగ్స్ వేసి డబ్బులు నష్టపోయి తన జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కోలూకొలేని విధంగా ఆర్థిక నష్టం జరిగితే కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. బెట్టింగ్స్ కాసీ బంగారు జీవితాలను భంగం చేసుకోవద్దని అన్నారు. యువత ఆన్ లైన్ గేమ్ లకు దూరంగా ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు కూడా దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా బెట్టింగ్స్ కు పాల్పడితే సమాచారం ఇవ్వాలని సూచించారు. యువత మంచి మార్గాలను ఎంచుకోవాలన్నారు.

# ఫ్యూచర్ సిటీ"లో విలీనం చెయ్యాల్సిందే

- జెఏసి కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖులకు వినతిపత్రాలు





మహేశ్వరం మార్చ్ 22 (నగరనిజం) :మహేశ్వరం ప్రాంతాన్ని కచ్చితంగా ఫ్యూచర్ సిటీలో విలినం చెయ్యాల్సిందే అంటు జెఎసి చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ వత్తుల రఘుపతి అధ్వర్యంలో శనివారం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డిని అలాగే మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని జెఎసి కమిటీ ఆధ్వర్యంలో కలిసి మహేశ్వరం మండలాన్ని పూర్తిగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఫ్యూచర్ సిటీలో విలీనం చేసేలా కృషి చేయాలని వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నాటి మనోహర్ కడారి జంగయ్య యాదవ్,హన్మగల్ల చంద్రయ్య, సినియర్ పాత్రికేయులు జగన్ రెడ్డి, పోతర్ల సుదర్శన్ యాదవ్,వర్కల యాదగిరి గౌడ్, మద్ది కరుణకర్ రెడ్డి, కంది రమేష్, దత్తు నాయక్, ఎద్మ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చైతన్య యూనివర్సిటీలో 13వ పట్టభద్రుల దినోత్సవ వేడుకలు





మొయినాబాద్, మార్చి 22 (నగర నిజం): ప్రపంచ దేశాల్లోవిద్య అనేది సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమైనదని డైరెక్టర్ ఆఫ్ ది నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ సూర్యనారాయణమూర్తి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్నగర్ సమీపంలో గల చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ కళాశాలలో స్నాతకోత్సవ కార్యక్రమాన్ని యూనివర్సిటీ కులపతి డాక్టర్ పురుషోత్తంరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. డిగ్రీ పట్టాలు పొందిన వారందరికి గోల్డ్ మెడల్స్, డిగ్రీ పట్టాల పంపిణి కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యనారాయణమూర్తితో పాటు ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ఇనుగుల పెద్దిరెడ్డిలు పాల్గొని జ్యోతి ప్రజ్యాలన చేసి ప్రారంభించారు. అనంతరం సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత వృత్తిపరమైన జీవితాల్లో సమగ్ర ఆరోగ్యాన్ని సంపాదించుకోవాలని సూచించారు. భౌతిక, మానసిక, ఆధ్మాత్మిక భావోద్వేగ ఆర్థిక మేధో పరమైన అభివృద్ధి ప్రాముఖ్యతపై వివరించారు. ప్రపంచ దుకృదంతో నాయకత్వ లక్షణాలతో ముందుకెళ్లాలన్నారు. అనంతరం చైతన్య యూనివర్సిటీ వ్యవస్థాపకులు, ఛాన్సలర్ డాక్టర్ సి.హెచ్. పురుషోత్తంరెడ్డి, మాజీ మంత్రి ఇనుగల పెద్దిరెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు జ్ఞానాన్ని, నైతిక విలువలను సంపాదించుకున్నప్పుడే సమాజానికి సేవ చేయాలనే తత్వం అలవర్చుకుంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో చైతన్య డీమ్డ్ టూబీ కళాశాల ఛాన్సలర్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ విక్రమ్రెడ్డి, డైరెక్టర్ చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారి సాత్వికరెడ్డి, వైస్ ఛాన్సలర్ శంకర్ లింగం. పబ్లిక్ రిలేషన్ అధికారి గాదె రాంబాబు, రిజిస్ట్రార్ రవీందర్, వెంకటయ్య, రాజు, కవిత, సుందర్రామ్, పవన్ కుమార్, ప్రత్యూష్ణా, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.



# చిన్నపిల్లలు చదువుతో పాటు కళా,సాంస్కృతిక రంగాల్లో రాణించాలి





- చిన్నారులను భవితలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే..
- చిన్నపిల్లలకు విద్యాబుద్ధులతో కూడిన విలువలను నేర్పించాలి
- చిన్నపిల్లల ఎదుగుదలకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తోడ్పడాలి
- చిన్నారులు టీవీలకు, స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండాలి
- ప్రపంచంలో శక్తివంతమైనది కేవలం చదువు ఒక్కటే
జూనియర్ సివిల్ కోర్టు జడ్జీ యశ్వంత్ సింగ్
- చిన్నపిల్లలు ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి
- చిన్నారుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో మమేకమై ఉండాలి
- చిన్నారులను అన్ని రంగాల్లోనూ ప్రోత్సహించేందుకు కృషి
- ఇబ్రహీంపట్నం జీ స్కూల్ చైర్మన్ కిషోర్ కుమార్
- ఘనంగా ఇబ్రహీంపట్నం జీ స్కూల్ 2 వ వార్షికోత్సవం
- చూపరులను ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు
- తల్లిదండ్రులను, సభికులను ఆకట్టుకున్న చిన్నపిల్లల యాంకరింగ్, కరాటే

ఇబ్రహీంపట్నం, మార్చి 22 ( నగరనిజం) : చిన్నపిల్లలు చదువుతో పాటు కళా,సాంస్కృతిక రంగాల్లో రాణించాలని జూనియర్ సివిల్ కోర్టు జడ్జీ యశ్వంత్ సింగ్ అన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందన్నారు. చదువుతో పాటు క్రీడా,సాంస్కృతిక రంగాల్లో రాణించాలని అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం ఎంబీఆర్ నగర్ లోని జీ స్కూల్ 2 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి యశ్వంత్ సింగ్, జీ స్కూల్ చైర్మన్ కిషోర్ కుమార్, ప్రిన్సిపాల్ పూర్ణిమ్మలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నపిల్లలను ఉద్దేశించి జడ్జి యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ... ప్రపంచంలో శక్తివంతమైనది కేవలం చదువు ఒకటేనని అన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఆస్థులు, అంతస్తులు మనిషి జీవితాన్ని నిర్దేశించలేవని, కేవలం చదువుతోనే మనిషి జీవితంలో వెలుగులు నిండుతాయన్నారు. చదువంటే కేవలం పుస్తక పరిజ్ఞానం మాత్రమే కాదని, ఆటలు,క్రమశిక్షణ, మానవీయ, నైతిక విలువలు నేర్చుకోవడమే అసలైన విద్య అన్నారు. నేటి సమాజంలో చిన్నపిల్లలను జాగ్రత్తగా పెంచాలన్నారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో మమేకమై పిల్లల ఎదుగుదలకు తోడ్పడాలని కోరారు. చిన్నపిల్లలు టీవీలకు, స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. ఆన్ లైన్ గేమ్ లకు బానిసలు కావోద్దన్నారు. చిన్నారులు చదువుతోపాటు వివిధ రంగాల్లో రాణించేందుకు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సహకరించాలని సూచించారు, బాల్యం నుంచే లక్ష్యం ఏర్పాటు చేసుకుని దాని సాధనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. పిల్లలకు మంచి విద్యా బుద్ధులతో కూడిన విలువలను నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలకు మంచి పౌష్ఠిక ఆహారంతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. చిన్నపిల్లలను అన్ని రంగాల్లో రాణించేలా తమ తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలన్నారు. తక్కువ ఫీజులతో మెరుగైన విద్యను అందించాలన్నారు. క్రీడా రంగాలవైపు కూడా చిన్నారులను ప్రోత్సహించాలన్నారు. నేటి తరం చిన్నారులు అన్ని రంగాల్లో తమదైన ముద్ర వేస్తున్నారని అన్నారు. చిన్నపిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్న జీ స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. అనంతరం జీ స్కూల్ చైర్మన్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ... చిన్నపిల్లలను అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తూన్నట్లు తెలిపారు. చిన్నపిల్లలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే విజయం తత్యం అన్నారు. ఆ దిశగా చిన్నారులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పిల్లలు మంచివారితో స్నేహం చేసేలా తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. తమ స్కూల్ లో ఉన్నతమైన విద్యతోపాటు మంచి క్రమశిక్షణతో కూడిన ఆటపాటలు, కరాటే, కాలిగ్రఫి, వంటి శిక్షణలు కూడా పిల్లలకు అందిస్తున్నామని తెలిపారు. స్కూల్ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే 100 మంది విద్యార్థులకు పై అడ్మిషన్స్ అయ్యాయని, అందుకు జీ స్కూల్ ఎంచుకున్నందుకు చిన్నారుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ పూర్ణిమ్మ మాట్లాడుతూ.. తమ స్కూల్ తక్కువ ఫీజులతో విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తున్నామని అన్నారు. కేవలం చదువు ఒక్కటే కాకుండా ఆట,పాటల్లో కళా రంగాల్లో,సాంస్కృతిక రూపాల్లో కూడా విద్యార్థులను అన్ని విధాల ప్రోత్సహిస్తున్నామని అన్నారు. పిల్లలకు మంచి విద్యతో పాటు చక్కటి నడవడికను నేర్పుతున్నట్లు చెప్పారు. అనంతరం చిన్నపిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక, కార్యక్రమాలు, కరాటే చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు చేసిన యాంకరింగ్, కరాటే సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం జీ స్కూల్ చైర్మన్ కిషోర్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరైన జడ్జీ యశ్వంత్ సింగ్, తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. కార్యక్రమంలో అకాడమిక్ హెడ్ పద్మప్రియా, స్కూల్ ప్రిన్సిపాల్ పూర్ణిమ్మ, అకాడమిక్ ఇంఛార్జి జ్యోతి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.





# ఎ.డి.వి ముదాబీర్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు



వనస్థలిపురం/నగరనిజం: వనస్థలిపురంలోని గురుద్వార్ సమీపంలో శుక్రవారం నాడు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎ.డి.వి ముదాబీర్ ఖాన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, బియన్ రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, మన్సురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, బియన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చింతల రవికుమార్, నాయకులు సంజయ్, కటక అరవింద్ రెడ్డి, వనస్థలిపురం సీఐ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదాబీర్ ఖాన్ మాట్లాడుతూ ...గత 12 ఏళ్లుగా ఇఫ్తార్ విందును నిర్వహిస్తున్నామని, దీని ముఖ్య ఉద్దేశం కుల మత భేదాలను మరిచి సమాజంలో ఐక్యతను చాటడం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు."రంజాన్ శుభాకాంక్షలు" అని తెలిపారు.